జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 25-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 320 పేజీలు: 4 వెల: రూ.7



# క్లిక్‌తో కోట్లు కాజేసిన.. కేటుగాడు!

* ఎస్ఎంపురంలో ఆన్‌లైన్ మాయాజాలం
* కాప్చా పేరుతో కోట్లు కొల్లగొట్టిన ఘనుడు
* నమ్మకమే పెట్టుబడి.. క్లిక్‌తో కుప్పకూలిన కలలు
* ఫిర్యాదు చేసిన బాధితులు
* సీఐడీ దర్యాప్తు వేగవంతం * కేటుగాడి ఆస్తులు జప్తు చేసిన సీఐడీ

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24 (వార్త):** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం ఎస్ఎంపురం గ్రామంలో ఒక యువకుడి ఆటుపోట్ల జీవితంలో, డిజిటల్ మాయాజాలం కలిసిపోయి వందల మంది ప్రజలను రోడ్డున పడేసింది. మద్ది నాగేశ్వరరావు అనే వ్యక్తి, "కాప్చా టైపింగ్ చేయండి, డబ్బు సంపాదించండి" అంటూ ప్రారంభించిన స్కీమ్‌లు, తర్వాత ఏకంగా కోట్ల రూపాయల మోసానికి మారాయి. ఈ కేసు ప్రస్తుతం సిఐడి పరిశోధనలో ఉండగా, ప్రభుత్వం ఆయనకు చెందిన ఆస్తులను జప్తు చేస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది.

## వెబ్‌సైట్ల వెనుక మోసం

captcha.in, dhanushads.click, mnrpro-jects.com వంటి వెబ్‌సైట్ల ద్వారా నాగేశ్వరరావు వృద్ధి చెందిన ఈ మోసం, మొదట్లో సాధారణ పనుల పేరుతో ప్రారంభమైంది. ఫోన్‌పే వలె డిజిటల్ చెల్లింపుల ద్వారా డబ్బులు వసూలు చేసి, ప్రారంభంలో కొంత లాభం ఇచ్చాడు. ఈ నమ్మకంతో మోసపోయిన వారి సంఖ్య పెరిగింది. కానీ చివరికి డబ్బులు ఆగిపోయి, అతను మాయలో పడే ప్రమాదం ఎక్కువవుతోంది. "అభిమానంతో కూడిన మోసాలు"పై చట్టపరంగా పోరాటం ఇంకా దశలకే పరిమితమైంది. ప్రభుత్వం ఇప్పుడప్పుడే ఆస్తుల సీజ్ దశలోకి ప్రవేశించింది.

## ఖాతాలు జప్తు.. రూ.3.92 లక్షలు

సర్కారు తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం, నాగేశ్వరరావు, అతని కుటుంబ సభ్యులు కలిగి ఉన్న 3 బ్యాంక్ ఖాతాలను సిఐడి ఫ్రీజ్ చేసింది. మొత్తం కస్టడీలోకి తీసుకున్న నిధుల మొత్తం కేవలం రూ.3.92 లక్షలు మాత్రమే.

**ఎస్బిఐ, యాక్సిస్ బ్యాంక్, హెచ్డిఎఫ్సిలో ఖాతాలు:**

ఖాతాదారులు: మద్ది నాగేశ్వరరావు, మద్ది జానకి

గరిష్టంగా ఉన్న ఖాతాలో రూ.2.23 లక్షలు మాత్రమే

ఇంకా బంగారు చోకర్ కూడా జప్తు.. ఇంకా సిఐడి జాబితా ప్రకారం, 54 గ్రాముల బంగారు చోకర్ ను కూడా అధికారులు జప్తు చేశారు. దాని విలువ రూ.4.00 లక్షలు.

స్థిరాస్తులపై సిఐడి కన్ను : రూ.33.53 లక్షల విలువ

**మద్ది కుటుంబానికి చెందిన స్థిరాస్తుల జాబితా ఇది:**

1. 28 సెంట్ల తడి భూమి - రూ.7.56 లక్షలు
2. 187.32 గజాల ఖాళీ స్థలం - రూ.8.42 లక్షలు
3. 870 చదరపు అడుగుల డాబా ఇల్లు - రూ.17.54 లక్షలు

ఈ మొత్తం ఆస్తుల విలువ రూ.33.53 లక్షలు మాత్రమే.

Annexure – III to G.O.Ms. No.72, Home(General.A)Department, Dated. 23.04.2025.

(Frozen bank accounts)

| Sl. No. | Name of the Bank | Name of the Branch | Account No. | Name of the Account Holder | Frozen amount Rs. |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1 | State Bank of India | Etcherla, Srikakulam Dist. | 62292263963 | Maddi Nageswara Rao | 1,49,590/- |
| 2 | Axis Bank | Amadalavalasa, Srikakulam Dist. | 920020068955017 | Maddi Nageswara Rao | 2,23,756/- |
| 3 | HDFC Bank | Arasavelli temple road, Srikakulam Dist. | 5020061228902 | Maddi Janaki | 19,396/- |
| Total Amount : Rs. | | | | | 3,92,742/- |

KUMAR VISHWAJEET
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

//FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

6/7

Annexure – I to G.O.Ms. No.72, Home(General.A)Department, Dated 23.04.2025.

(Immovable Property)

| Sl. No. | Document No., Date of Regn.& SRO | Name of the Executants | Name of Claimant | Sy. No. & Extent of land | SRO Market Value Rs. |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1 | 4778/2021 Dt. 27.10.2021 of SRO, Ponduru | Narayanasetti Chakravarthi | Maddi Janaki | Vacant residential plot no.6 to an extent of 100 Sq. Yds Situated inSy.No.134-1A, 2, 3 of Etcherla Village & Mandal of Srikakulam Dist. | 4,50,000/- |

KUMAR VISHWAJEET
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

//FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

4/7

Annexure – II to G.O.Ms. No.72, Home(General.A)Department, dated. 23.04.2025.

(Movable property)

| Sl. No. | Name of the Gold ornament | Carats | Weigh | Market Value Rs. |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1 | One gold choker | 22 Carats | 54 grams (Approx.) | 4,00,000/- |

KUMAR VISHWAJEET
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

//FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

5/7

Annexure – IV to G.O.Ms. No.72, Home(General..A)Department, Dated. 23.04.2025.

(Immovable properties)

| Sl. No. | Docu. No., Date of Regn.& SRO | Link document | Name of the Executants | Name of Claimant | Sy. No. & Extent of land | SRO Market Value Rs. |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1 | 5675/2022 dt. 12.10.2022 of SRO, Ponduru | Vide Link doc. 997/2022 dt. 23.02.2022 of SRO Ponduru and 997/2022dt.07.07.2022 of SRO Mandasa | Annepu Lakshmana Rao | Jadugulla Syamala Rao | Wet Land to an extent of 28 cents situated in Sy.No. 121-1 at SM Puram Village, Etcherla Mandal of Srikakulam Dist. | 7,56,000/- |
| 2 | 998/2022 dt. 07.07.2022 of SRO, Mandasa | | Maddi Nageswara Rao | Annepu Lakshmana Rao | Vacant land to an extent of 187.32 Sq.yrd., situated in Sy.No.238-5 at SM Puram Village, Etcherla Mandal of Srikakulam Dist. | 8,42,940/- |
| 3 | 5047/2023 Dt. 13.10.2023 of SRO Ponduru | Vide link doc.No. 2227/2022 dt. 3.12.2022 of SRO, Mandasa | Mortgagee: IIFL, Home Finance Ltd., Srikakulam | Mortgager: Paidi Appala Naidu | RCC Dhaba house & site to an extent of 870 sq.ft., and 119.22 Sq.yrds., situated in Sy.No.274 at SM Puram Village, Etcherla Mandal of Srikakulam Dist. | 17,54,490/- (12,18,000+ 5,36,490) |
| Total Value Rs. | | | | | | 33,53,430/- |

KUMAR VISHWAJEET
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

//FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

అలాగే, సీఐడీ జప్తు చేసిన మరింత సమాచారం ప్రకారం మద్ది జానకి పేరిట 100 గజాల ఖాళీ ప్లాట్ కూడా జప్తు చేశారు, దీని సబ్ రిజిస్టర్ కార్యాలయ విలువ రూ.4.50 లక్షలు.

సీఐడీ ఆధారాల ప్రకారం, మోసానికి గురైన బాధితులు మొత్తం రూ.2.51 కోట్లు గల్లంతయ్యాయి. కానీ అందులో తిరిగి లభించిన మొత్తం కేవలం రూ.46 లక్షల వరకే ఉంది. మిగతా నష్టం బాధితులపై భారం.

## మరో ముళ్ల బాట

ఈ మోసాలు ఇప్పటికి ఆగిపోలేదని అధికారులు చెబుతున్నారు. డిజిటల్ లాభాలు పేరిట ప్రజలు



# సీఎం చంద్రబాబు పర్యటన.. విజయవంతం చేయండి

* ఈనెల 26న మత్స్యకారుల ఖాతాల్లోకి రూ.258 కోట్లు * బుడగట్లపాలెంలో మత్స్యకార చేయూత పథకం పంపిణీ
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు * సీఎం పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలన



**శ్రీకాకుళం, ఏప్రిల్ 24 (వార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 26న ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో పర్యటించనున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 26న మత్స్యకార చేయూత పథకం కింద లబ్ధిదారులకు రూ.258 కోట్లు పంపిణీ చేయనున్నారన్నారు. గురువారం మంత్రి అచ్చెన్నాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్



స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డితో కలిసి బుడగట్లపాలెం గ్రామంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం మత్స్యకారులకు తగిన చేయూత అందించలేకపోయిందని, పార్టీ ప్రామాణికంగా మాత్రమే పథకాలను అమలు చేసినట్లు విమర్శించారు. గత పాలనలో కొందరికి రూ.10వేలు మాత్రమే ఇచ్చారు. కనీసం బోట్లు, వలలు కూడా ఇవ్వలేకపోయారు. కానీ తాము నిస్సహాయ మత్స్యకారులకు మెరుగైన సహాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పర్యటనకు భద్రతాపరంగా కచ్చితమైన ఏర్పాట్లు చేయాలని, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, అగ్నిమాపక సహా అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

## పది ఫలితాల్లో జోష్‌త

**మందస, ఏప్రిల్ 24(వార్త):** విద్యార్థులు తమ ప్రతిభ చూపుతున్నారు. మందసకు గుర్తింపు తీసుకువస్తున్నారు. రాష్ట్రస్థాయిలో మందస అంటే ఏమిటో తడఖా చూపుతున్నారు. స్థానికుల్లో జోష్ నింపుతున్నారు. మందస మండలంలోని హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కంచరాన జోషిత ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఏకంగా 597 మార్కులు సాధించి.. ప్రభుత్వ పాఠశాలల సత్తా నిరూపించింది. ఓ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన జోషిత కార్పోరేట్ స్కూళ్ల ఫలితాలను తలదన్నేలా ఎంతో కష్టపడి, శ్రమించి మార్కులు తీసుకురావడంతో ప్రతీ ఒక్కరూ ఆమెను అభినందిస్తున్నారు. ఉపాధ్యాయులు పడిన శ్రమకు ఫలితం దక్కడంతో వారు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మండలంలో ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు పూర్వ వైభవాన్ని సంతరించుకోగలవని విద్యాధికులు పేర్కొంటున్నారు.



# శాస్త్రీయ పద్ధతులతోనే అధిక దిగుబడులు

**- ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24(వార్త):** రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవడం అవసరమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రాగోలు వ్యవసాయ పరిశోధన స్థానంలో గురువారం నిర్వహించిన వ్యవసాయ శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత వరిశోధన మండలి ఎస్.సి. సబ్ ప్లాన్ కార్యక్రమం కింద ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ పరిశోధన స్థానం, రాగోలు ఆధ్వర్యంలో ఈ శిక్షణ, క్షేత్ర సందర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రైతులు పంట సరళిలో మార్పులు చేసి, వాతావరణానికి అనుగుణంగా సాగు చేపడితే ఆదాయాన్ని పెంచుకోవచ్చు. పచ్చి రొట్ట ఎరువుల వినియోగం, వరి-అపరాల పంటల సరళి, సూక్ష్మ నీటి సాగు (డ్రిప్, స్ప్రింక్లర్) విధానాలను అమలు చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి. ముఖ్యంగా మొక్కజొన్న వంటి పంటల్లో నత్రజని ఎరువులను తగ్గించి సమతుల్యంగా వాడాలని సూచించారు. కీటక శాస్త్రవేత్త డా. పి. ఉదయబాబు మాట్లాడుతూ, "బయోకంట్రోల్ విధానాల వినియోగం ద్వారా కీటకాల నియంత్రణ చేయొచ్చు. రసాయనిక మందులను పరిమితంగా వాడుతూ, పర్యావరణాన్ని కాపాడుతూ దిగుబడులను పెంచేలా శాస్త్రీయ




విధానాలు పాటించాలి" అని తెలిపారు. డా. కె. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, "రైతులకు మేధో, సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం ఎప్పుడూ సిద్ధంగా ఉంది. రైతులు నాణ్యమైన విత్తనాలు, పంటల ఎంపిక విషయంలో అవగాహన పెంచుకోవాలి" అని వివరించారు. రాగోలు పరిశోధన స్థానం మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లేలా కృషి చేస్తామని, శాస్త్రవేత్తలు హామీ ఇచ్చారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, శాస్త్రీయ సలహాలు అందించేందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గార, శ్రీకాకుళం మండలాలకు చెందిన రైతులు, రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సహాయకులు, మండల వ్యవసాయ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శన పొలాల్లో వరిలో ఖరీఫ్, రబీ పంటల పరిశీలన, వేసవి మినుము, పెసర సాగుపై శిక్షణ ఇచ్చారు. శాస్త్రవేత్తలు రైతులతో కలసి పంటల సాగుపై సాంకేతిక అంశాలను చర్చించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె. త్రినాథ స్వామి, వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డా. పి. ఉదయబాబు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కె. భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



# అంతర్గత ఆడిట్‌తో అధిక ప్రయోజనం

**మందస, ఏప్రిల్ 24(వార్త):** అన్ని గ్రామ సంఘాలతో పాటు ప్రతీ స్వయంశక్తి సంఘానికి కూడా అంతర్గత ఆడిట్‌సంఘ సభ్యులకు అధిక ప్రయోజనం ఉంటుందని వెలుగు, ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మందసలోని మండల సమాఖ్య సమావేశ మందిరంలో గ్రామ సంఘాల పుస్తకాలను గురువారం ఆయన తనిఖీ చేసి, మాట్లాడారు. ప్రస్తుతం అన్ని మహిళా సంఘాలలో కూడా ఎక్కువ మొత్తంలో లావాదేవీలు జరుగుతుండడంతో నిధుల దుర్వినియోగం, అవకతవకలు జరగకుండా సభ్యులందరికీ పారదర్శకంతో జవాబుదారీగా ఉండే ఉద్దేశంతో ప్రభుత్వం కమ్యూనిటీ ఆడిట్ వ్యూహమును అమలు చేయమని ఆదేశించి ఉన్నందున ,అన్ని సంఘాలకు కూడా తప్పనిసరిగా అంతర్గత ఆడిట్ ను నిర్వహించి సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత గురించి అవగాహన కల్పించవలెనని వివరించారు. అన్ని సంఘాలలో కూడా క్షుణ్ణంగా తీర్మానం పుస్తకాన్ని పరిశీలించడంతో పాటు ఆర్థిక లావాదేవీలను సంఘం వారీగా, సభ్యురాలి వారీగా పొదుపులు, అప్పులు, ఆదాయాలు, ఖర్చులు, మొదలగు అన్ని అంశాలను కూడా సభ్యులందరికీ అర్థమవునట్లు పుస్తక నిర్వహణ ఉండాలని ఆదేశించారు. పుస్త నిర్వహణ లెక్కలు సరిగా లేని కొన్ని గ్రామాలలో అమాయకులైన చదువు రాని మహిళలు అనవసరంగా నష్టపోతున్న విషయాలను గుర్తు చేశారు. పుస్తక నిర్వహణ సరిగా లేని గ్రామ సంఘాలలో వి.వో.ఏ. సంబంధిత క్లస్టర్ కోఆర్డినేటర్ తదితర సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ తారక మోహన్, వీవోఏలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు విఘాతం కలిగించొద్దు

**- పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు**

**పలాస, ఏప్రిల్ 24(వార్త):** అభివృద్ధి పనులకు విఘాతం కలిగించవద్దని పలాస మున్సిపల్ కమిషనర్ నలిపిన రామారావు హెచ్చరించారు. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలలో గురువారం మునిసిపల్ కమీషనర్ పలు ప్రాంతాలలో మొగిలిపాడు, కేటీ రోడ్డు, కాశీబుగ్గ బస్టాండు,ఓల్డ్ పాత జాతీయ రోడ్డు 5, అన్న క్యాంటీన్ రోడ్డు ఉదయపురం, తదితర ప్రాంతాలలో పర్యటించి, శానిటేషనును పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. కాశీబుగ్గ 3 రోడ్స్ జంక్షన్ లో డ్రెయిన్ సిల్ట్ మరియు వేస్ట్ ను క్లియర్ చేయించడం జరిగింది. కాశీబుగ్గ 13వ వార్డు న్యూ కాలనీలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంచి నీటిని సరఫరా చేస్తున్న విధానాన్ని పరిశీలించడం జరిగింది. కాశీబుగ్గ ఓల్డ్ బస్టాండ్ రోడ్లో గల అన్న క్యాంటీన్ డైలీ ఇన్స్పెక్షన్స్ లలో భాగంగా ఈరోజు కూడా బ్రేక్ ఫాస్ట్ టైంలో ఇన్స్పెక్ట్ చేయటం జరిగింది. నిర్వహణ సంతృప్తికరముగా ఉన్నదని కమిషనర్ తెలియజేశారు.



రోజువారీ పర్యటనలో భాగంగా ఓల్డ్ జాతీయ రహదారి 5 రోడ్డులో త్వరలో ప్రారంభించబోయే ఉద్దానం ప్రాజెక్టు మంచినీటి పథకం పైప్ లైన్ పనులలో భాగంగా కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కాశీబుగ్గ అక్కుపల్లి జంక్షన్ పెట్రోల్ బంకు ఎదురుగా గల తాత్కాలిక ఆక్రమణలను గుర్తించారు. తదుపరి సదరు ఆక్రమణదారులను కమిషనర్ వారితో మాట్లాడుతూ ఆక్రమణదారులు వారి ఆక్రమణలను తొలగించుటకు విముఖత చూపించడం వలన కమిషనర్ జెసిబితో తొలగిం చేందుకు చర్యలు ఉపక్రమించడంతో ఆక్రమణదా రులు రాజీకి వచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ జంట పట్టణాల అభివృద్ధికి ప్రజలందరూ కూడా సహకరించవలసిందిగా కోరారు.

## గిరిజన మహిళను ..

# ఆదుకున్న 108 సిబ్బంది

**మందస, ఏప్రిల్ 24(వార్త):** మందస 108 అంబులెన్స్ ఓ నిండు గర్భిణీ ప్రాణాలను కాపాడింది. సిబ్బంది ఎంతో శ్రమించి, తల్లీ, బిడ్డలకు ఊపిరి పోశారు. వివరాలిలా ఉన్నాయి. మందస మండలంలోని గుడ్డికోల అనే గిరిజన గ్రామానికి చెందిన సవర కుమారికి పురిటి నొప్పులు వచ్చాయి. కొండపై గ్రామం ఉండడంతో వాహనం వెళ్లడానికి ఇబ్బందులు ఉన్నా...పైలట్ వాయలపల్లి మురళీమోహన్, ఈఎంటీ ఉప్పాడ గోపాలకృష్ణ ఎంతో సమన్వయంతో సకాలంలోనే గ్రామానికి వాహనాన్ని చేర్చారు. అప్పటికే కుమారి నొప్పులు అధికమయ్యాయి. పురిటినొప్పులతో బాధ పడుతున్న కుమారిని గ్రామంలోనే 108 వాహనంలో ఈఎంటీ ఉప్పాడ గోపాలకృష్ణ, పైలట్ వాయలపల్లి మురళీమోహన్ తమకున్న అనుభవంతో కుమారికి సుఖప్రసవం చేశారు. తల్లీ, బిడ్డలు క్షేమంగా ఉండగా, సిరిపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించి, ఆసుపత్రిలో చేర్చారు. ఎంతో సాహసంతో గిరిజన గర్భిణికి ప్రసవం చేసి, తల్లీ, బిడ్డను కాపాడిన గోపాలకృష్ణ, మురళీమోహన్‌కు కుమారి కుటుంబసభ్యులు, గిరిజనులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.





## బాబూరావును అభినందించిన సూరిబాబు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24(వార్త):** పొన్నాడ హైస్కూల్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేసిన అనుపోజు బాబూరావు శేష జీవితం.. ఆయురారోగ్యాలతో ఆనందంగా సాగాలని 31 డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి విభూతి సూరిబాబు ఆకాంక్షించారు. ఆయన సహోద్యోగులు గురువారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సభలో సూరిబాబు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, హెచ్‌ఎం అమ్మాజమ్మ, నారాయణపురం ప్రాజెక్టు వైస్ చైర్మన్ పంచి రెడ్డి కృష్ణారావు, గ్రామ పెద్దలు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ



**పలాస, ఏప్రిల్ 24(వార్త):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి ఆరాధన దినోత్సవ పర్వదినము పురస్కరించుకుని శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురం ఆధ్వర్యంలో గురువారం పలాస ప్రభుత్వ సామాజికఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఫలసహిత ఆహారము, స్వామివారి లఘు చిత్రపఠము, మరియు విభూతి స్వామివారి నామముతో రోగులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉప అధ్యక్షులు తాళాసు శ్రీను, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి, ఉపాధ్యాయులు దాలేటి, మురళి, శ్రీనివాస్, రవిశంకర్, సాంబమూర్తి, చిన్నారావు, వివేకానంద, ఋషీకేష్, అశోక్, హేమంత్, హేమ పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల స్వాగతపత్రం ఆవిష్కరణ




**శ్రీకాకుళం, ఏప్రిల్ 24(వార్త):** వచ్చే మే నెల 10, 11 తేదీల్లో ఏలూరు వేదికగా 'శ్రీ శ్రీ కళా వేదిక' సంస్థ నిర్వహించే 'ప్రపంచ తెలుగు సంబరాలు' ప్రచార ఆహ్వాన పత్రం గురువారం వెలువడింది. ఆ రెండు రోజుల సాహితీ పట్టాభిషేక మహోత్సవాలకు ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల నుంచి హాజరయ్యే పురస్కార విజేతలు, కవి బృందాల స్వాగతపత్రాన్ని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఆవిష్కరించారు. సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ కే.వి.జి.డి.బాలాజీ, ఏవో ముని రామకృష్ణ, డీన్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు,పూర్వ డీన్ మోహన్‌కృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ రవి, తెలుగు శాఖ సహాయాచార్యులు డా.పెద్దింటి ముకుందరావు, డా.పి.చిరంజీవిరావు, డా.రాకోటి శ్రీనివాసరావు, కళావేదిక ఉత్తరాంధ్ర అధ్యక్షుడు ఈ వేమన, పత్రికా రచయిత జంధ్యాల శరత్‌బాబు పాల్గొన్నారు.

## వైభవంగా ఆదిత్యుని కళ్యాణం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24(వార్త):** ప్రత్యక్ష దైవం ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి వారికి వైభవంగా కళ్యాణం నిర్వహించారు. చైత్ర బహుళ ఏకాదశి పురస్కరించుకొని స్వామి వారికి కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ తెలిపారు. గురువారం ఉదయం 8.00 గంటలకు కళ్యాణం ప్రాంభించారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగిందని ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ప్రతిభ చూపిన శ్రీక్షేత్ర



**మందస, ఏప్రిల్ 24(వార్త):** మందస మండలంలోని బిన్నళమదనాపురం గ్రామానికి చెందిన దిక్కల శ్రీక్షేత్ర 10వ తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభ చూపించింది. తండ్రి దిక్కల కిరణ్ కుమార్ ఓ ప్రైవేటు సంస్థలో పని చేస్తుండగా తల్లి కల్పన సాధారణ గృహిణి. శ్రీక్షేత్ర మొదటి నుంచి చదువులో ముందడగులో ఉండగా.. పదవ తరగతి ఫలితాల్లో 594 మార్కులు సాధించింది. మారుమూల పల్లె గ్రామమైన బిన్నళమదనాపురంలో శ్రీక్షేత్ర చూపించిన ప్రతిభకు స్థానికులు అభినందనలు తెలుపుతున్నారు. పోరుగడ్డగా గుర్తింపు పొందిన బిన్నళమదనాపురంలో సరస్వతీ పుత్రులకు కూడా కొదవలేదన్నవిధంగా గ్రామానికి గుర్తింపు తెస్తున్నారు.

RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHNOLOGIES : ANDHRA PRADESH
(Established through Act No. 18 of 2008 by the Govt. of Andhra Pradesh and recognized as per Section 2(f), 12(B) of UGC Act, 1956)

**Admission Noticifaction for Integrated Under Graduate Programs - 2025-26**

No.1/RGUKT-AP/UG/Admissions/2025, Date: 24-04-2025

Online applications are invited from eligible candidates for Admission into the Six Year Integrated B.Tech Programme in **RGUKT** AP campuses at Nuzvid, RK Valley (Idupulapaya), Ongole and Srikakulam for the academic year **2025-26**. Interested candidates can apply for admission online through University website www.rgukt.in/ AP online center.

Candidates can submit their online applications from **10:00 AM** on **27-04-2025**. The last date for submission is **20-05-2025, up to 5.00 PM.** For more details, visit the university website at www.rgukt.in

DIPR No. 4060PP/CL/Advt/1/1/2021-22 Sd/ Convener

## ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24(వార్త):** ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. పదో తరగతిలో మార్కుల ఆధారంగా ఆరేళ్ల బీటెక్ కోర్సుల్లో నేరుగా ప్రవేశాలు కల్పించనున్నారు. నూజివీడు (ఏలూరు జిల్లా), ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ, వైఎస్ఆర్ జిల్లా), ఒంగోలు (ప్రకాశం జిల్లా), ఎచ్చెర్ల (శ్రీకాకుళం జిల్లా)లో ఈ క్యాంపస్‌లు ఉన్నాయి. ఈ నెల 27 ఉదయం 10 గంటల నుంచి మే 20 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో www.rgukt.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము జనరల్ అభ్యర్థులకు రూ.300, రిజర్వ్ వర్గాలకు రూ.200, ఇతర రాష్ట్రాల అభ్యర్థులకు రూ.1000.

## కస్తూర్బా క్రీడాకారిణులకు ఆలయన్స్ క్లబ్ వితరణ



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 24(వార్త):** జాతీయ స్థాయి నెట్ బాల్ సబ్ జూనియర్ ఛాంపియన్షిప్ పోటీలకు పయనమవుతున్న స్థానిక కస్తూరిబా పాఠశాల విద్యార్థినులు జి.అంజలి( 8 వ తరగతి), పి.హైమా(9 వ తరగతి) లకు ఖర్చుల నిమిత్తము 6000 రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక అలయన్స్ క్లబ్ సభ్యులైన బత్తుల వెంకటరమణ (లలితాంబికా క్లాత్ స్టోర్) అందించారు. కార్యక్రమములో కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ పొన్నాడ శిరీష, పిఇటి భారతి, ఆలయన్స్ క్లబ్ పి.ఆర్.ఓ దక్కత గోపినాథ్ రెడ్డి, సభ్యులు బాలకృష్ణ, ఢిల్లీశ్వర రావు, బత్తుల రామారావు లోపింటి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు అభినందనలు




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 24(వార్త):** పది ఫలితాల్లో ఉత్తీర్ణులై మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన ఈదుపురం పాఠశాల విద్యార్థిని అంజలి బెహరా (589/600)ను ఇచ్ఛాపురం మండల విద్యాశాఖాధి కారులు కురమాన అప్పారావు, ఎస్.విశ్వనాథం, సిబ్బంది అభినందించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను ఉత్తమ అణిముత్యాలుగా తీర్చిదిద్ది ఇంతటి ప్రతిష్టాత్మక ఫలితాల్ని అందించడంలో కృషి చేసిన మా ప్రభుత్వ ఉపాధ్యాయుల సత్తాచాటిన ప్రభుత్వ ఉపాధ్యాయులందరికి అభినందనలు తెలియపరిచారు. ఇదే స్ఫూర్తితో మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి రానున్న రోజుల్లో ప్రభుత్వబడులను బలోపేతం చేయడంలో కృషి చేయాలని ఉపాధ్యాయుల్ని ఎమ్ఈవోలు కోరారు.

## ఎంపీటీసీలను సన్మానించిన ఎంపీడీవో నీరజ

**కొత్తూరు, ఏప్రిల్ 24 (వార్త):** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం కొత్తూరు మండలంలోని ఎంపీటీసీలను ఎంపీడీవో వి.నీరజ సన్మానించారు. తొలుత కాశ్మీర్‌లోని పహల్గాం లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ కొన్ని నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఎంపీటీసీలకు సన్మానం చేసారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్‌రావు, టీడీపీ సీనియర్ నాయకుడు అగతముడి భైరాగినాయుడు, సారిపిల్లి ప్రసాద్, ఈవోపీఆర్డి, సూపరింటెండెంట్, మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా పనిచేద్దాం



**శ్రీకాకుళం, ఏప్రిల్ 24(వార్త):** టీడీపీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా పనిచేద్దామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు గురువారం స్థానిక 80 అడుగుల రోడ్డులో గల జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీలో సంస్థగతంగా నియామకాలు చేపడతామని, నిజాయితీగా పార్టీ కోసం శ్రమించిన వారికి గుర్తింపు, గౌరవం కలుగుతుందని చెప్పారు. అలాగే పార్టీలో సంస్థగత నియామకాలకు సంబంధించి అంతా ఏకతాటిపై ఒకే మాట మీద నిలబడి మరింత గొప్పగా పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని, ఎటువంటి విభేదాలకు తావు లేకుండా నియామకాలు చేపడతామని భరోసా ఇచ్చారు. వివాదాలకు తావు లేదని, పార్టీలో అందరికీ సముచిత గౌరవం, గుర్తింపు లభిస్తుందని అన్నారు అంతా కలిసికట్టుగా ఏకగ్రీవంగా నియామకాలు చేపడతామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని ఘనవిజయం వైపు తీసుకువెళదామన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజారిటీ సాధించాలని వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు పూర్తిస్థాయి భరోసా మనం కల్పించాలని కోరారు. కార్యక్రమానికి పార్టీ అబ్జర్వర్‌గా చింతలపూడి రామకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షుడు మాదారపు.వెంకటేష్, అరవల రవీంద్ర. జామి భీమ్ శంకర్రావు, శ్రీకాకుళం, గార మండలాలు, పట్టణం నుంచి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



**శ్రీకాకుళం, ఏప్రిల్ 24(వార్త):** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అధ్యక్షతన శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన స్థితిగతుల మెరుగునకు ఎంతగానో దోహదపడిందన్నారు. నిధులను వినియోగించుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని రూపొందించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు సర్పంచ్‌లను, సరుబుజ్జిలి, పలాస జడ్పీటీసీ సభ్యులు సురవరపు నాగేశ్వరరావు, మచ్చ రత్నాలు, జడ్పీ సీఈవో ఎల్.ఎన్.వి.శ్రీధర్‌రాజాను దుశ్శాలువాతో సన్మానించారు. ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24(వార్త):** శ్రీకాకుళం నియోజకవర్గంలోని సింగుపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయి వైద్య సిబ్బంది ప్రజలకు ఏ విధంగా వైద్యం అందిస్తున్నారు, తెలుసుకునేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు తీసుకొచ్చామని, ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు సంపూర్ణ వైద్య సేవలు అందించేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు చేరువయ్యేందుకు వైద్యులు ప్రయత్నం చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు రోగులకు ఏ విధమైన సదుపాయాలు అందుతున్నాయి ఆరా తీశారు పూర్తిస్థాయిలో వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో



ఉండాలని ప్రజలకు ఏ క్షణంలో ఏ ఆపద వచ్చినా ఆదుకునే విధంగా వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు. వైద్యశాలలో మందులు కొరత లేదని బిల్డింగ్ అవసరం ఉన్నట్లు గుర్తించారు అన్ని సదుపాయాలతో ప్రాథమిక వైద్య కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక





## విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం



**పలాస, ఏప్రిల్ 24(వార్త):** చినబాడాం ఫీడర్ పరిధిలో ఆర్‌డిఎస్ఎస్ స్కీంలో కొత్త విద్యుత్ స్తంభాలు వేయడానికి శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేయబడునని పలాస డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పెంటిబద్ర, జయారంచంద్రపురం, పద్మనాభపురం , ఓల్డ్ ఎన్ హెచ్ 5 రోడ్డు, తాలభద్ర నీలాపురం, నర్సిపురం, రైల్వేగేట్ డౌన్, పెసరపాడు, చిన బాడాం. అంతరకుడ్డ, రాజపురం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఒక ప్రకటనలో తెలియజేశారు. వినియోగదారులంతా సహకరించాలని కోరారు.

**కొవ్వొత్తుల ర్యాలీ..**

**పలాస, ఏప్రిల్ 24(వార్త):** జమ్మూ కాశ్మీర్, పహల్గాంలో జరిగిన దుర్మార్గమైన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన 28 మంది పర్యాటకులకు నివాళిగా పలాసలో గురువారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

ఈసందర్బంగా జనసేన పలాస నియోజకవర్గ నేత డాక్టర్ దుర్గారావు మాట్లాడుతూ అమాయక యాత్రికుల ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం, ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతిని చేకూరాలని, ఆ భగవంతుడుని ప్రార్ధిస్తున్నామన్నారు. ఉగ్ర దాడిని జనసేనపార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, మృతులకు సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. మూడు రోజులపాటు సంతాప కార్యమాలు నిర్వహించాలని జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారన్నారు.



కార్యక్రమంలో జనసేన పలాస నియోజక వర్గం మందస మండల అధ్యక్షులు కుప్పయి గోపాల రావు, నీలకంఠం, జనసైనికులు కోన కృష్ణారావు, దువ్వాడ వంశీ చౌదరి, కార్యక్రమాల నిర్వహణ మెంబర్ గిరీష్, శ్రీకాంత్, దీనాపాత్రో, అశోక్, దేవ, ప్రదీప్ కుమార్, ధర్మారావు తదితరులున్నారు.

# పహల్గాం మృతులకు ఘన నివాళి



**శర్వాణి విద్యాలయ ఆధ్వర్యంలో మానవహారం**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24(వార్త):** జమ్ముకాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాద ముష్కరమూకలు సాగించిన నరమేధంలో అసువులుబాసిన భారతీయుల కుటుంబాలకు సంతాపం, సంఘీభావాన్ని తెలుపుతూ శ్రీకాకుళం శర్వాణి విద్యాలయ అధినేత అంధవరపు సూరిబాబుగారి ఆధ్వర్యంలో తే 24-04-2025 ది (గురువారం) అరసవల్లి మిల్లు జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబుగారు మాట్లాడుతూ ఈ ఉగ్రచర్యను అత్యంత పాశవికమైన పిరికిచర్యగా పేర్కొన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్లిష్ట సమయంలో భారతావని యావత్తు బాధితుల వెంట ఏకతాటిపై నిలబడి భారత సమగ్రతను చాటిచెప్పాలని, ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడుతున్న పొరుగుదేశమైన పాకిస్తాన్ ఆగడాలను ఎదుర్కొని ధైర్యంగా నిలబడాలని ఆకాంక్షిస్తూ, ఆ స్ఫూర్తిని నింపేందుకే ఈ మానవహారం చేపట్టినట్లు తెల్పారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలని దానికి భారతదేశం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రపంచ దేశాల్లో ఆదర్శంగా తీసుకున్న దేశం భారతదేశమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ కలిసి చేతులుకలిపి మానవహారంగా ఏర్పడ్డారు. "భారతమాతాకి జై" నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ఈ కార్యక్రమములో కరస్పాండెంట్ ఎ. ఆంజనేయులు, హెడ్మిస్ట్రెస్ డా౹౹ కె. రేఖ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్టార్ వాకర్స్ క్లబ్ స్టార్ వనిత వాకర్స్ క్లబ్ సంయుక్తంగా నిన్న జరిగిన కాశ్మీరులోయలో అతి దారుణమైన సంఘటన హేయబద్ధమైనది పాకిస్తానీ ఉగ్రవాది సంస్థలు ఈ ఘటనకు భారత దేశ పర్యాటకులు మరియు విదేశ పర్యాటకులలు 28 మంది హత్యకు గురి అయినారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ సంతాపాన్ని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమం స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు గ్రేదెలు ఇందిరా ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.




**పలాస, ఏప్రిల్ 24(వార్త):** ఫహల్ గాం లో యాత్రికులపై ఉగ్రదాడికి నిరసనగా, ఉగ్రదాడిలో మరణించిన 28 మంది భారతీయ కుటుంబాలకు సానుభూతిని తెలియజేయుటకు గ్రీన్ ఆర్మీ పలాస వాసిపేజ్ వారి ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు ,ప్రజలు గురువారం కాశీబుగ్గ పాత బస్టాండ్ గాంధీ విగ్రహం నుండి ప్రారంభమై శ్రీనివాస్ లాడ్జ్ మానవహారం నిర్వహించి, పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులందరూ మాట్లాడుతూ ఉగ్రవాద చర్యలను మరణ హోమాన్ని ముక్తకంఠంతో ఖండించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ %ఉ% గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ మతం పేరుతో జరిగిన మారణ హోమాన్ని ఖండిస్తూ సెక్యులర్ దేశంలో అన్ని మతాలు కులాలు సమానమని, అన్నింటికీ మించి మానవత్వం గొప్పదని చెప్పారు. సీనియర్ నాయకులు దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ అమాయకులైన యాత్రికులను ప్రాణాల తీయడం అనేది మంచి చర్య కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిన్ని, మామిడి ప్రసాద్, ధర్మారావు, ఉత్తరాంధ్ర జేడి కార్మికులనాయకులు తేప్పల అజయ్ కుమార్, మద్దిల రామారావు, లోకనాథం, ప్రశాంత సాయి మోహన్ రావు, పలాస వాసి దిలీప్, పవన్ పుత్ర ఫాల్గుణ రావు, తిరుపతి సౌర, ప్రసాద్, ప్రతాప్, సాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనసర జనసేన ఆధ్వర్యంలో ..**

**భామిని, ఏప్రిల్ 24(వార్త):** జమ్ముకాశ్మీర్‌లోని పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని ఖండిస్తూ.. భామిని మండలం ఘనసర గ్రామంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మడపాన అనీల్ కుమార్ ఆధ్వర్వంలో జనసేన నాయకులు, జన సైనికులు గ్రామ ప్రజలు కొవ్వొత్తులతో నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ లో జరిగిన దుర్మార్గమైన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన భారతీయ పౌరులకు సంతాపం తెలిపేలా జనసేన శ్రేణులు అందరూ కొవ్వొత్తుల ర్యాలీ మానవహారాన్ని అన్ని గ్రామాల్లో చేయాలని, ఉగ్రదాడిలో మరణించిన మృతుల కుటుంబాలకు హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా సానుభూతి తెలియజేయాల్సిందిగా పిలుపునిచ్చారు.





## అలరించిన కూచిపూడి నృత్యాలు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 24(వార్త):** శ్రీ తారక మంత్ర సహిత పంచకుండాత్మక యజ్ఞం యజ్ఞంలో వెంకటేశ్వర నియోజకవర్గ డాన్స్ అకాడమీ చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి శాస్త్రీయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. త్రిదండి చిన్న జీయర్ స్వామి కి బెల్లు పడ ప్రజలతోపాటు చిన్నారులు నృత్యంలో స్వాగతం పలికారు. పలికి స్వాగతం స్వాగతం జీయర్ జీయర్ అని స్వామివారి ప్రత్యేక గీతాలకు చిన్నారులు హావభావాలతో భక్తులను ఆకట్టుకున్నారు అకాడమీ వ్యవస్థాపకులు చిన్నా గురుస్వామి దంపతులు నాట్య గురువు శృతి పట్నాయక్ ఆధ్వర్యంలో మొదటి రోజు నాట్యంలో డాన్స్ టీచర్స్ కావ్య శైలు పూజ జయలక్ష్మి శ్వేత జాగృతి ప్రీతి పాల్గొన్నారు చిన్నారులు నాట్యంలో ప్రణవి నిహారిక సంజన స్రవంతి జ్వాలా లావణ్య జెస్సికా రమ్యశ్రీ రేష్మ అలేఖ్య శ్రీనిధి పల్లవి సౌమ్య సాన్విక దీపిక నిషా అంకిత పండితో శోభన విద్యా మౌనిక తనుశ్రీ రమ్య మధుశ్రీ హారిక ఢిల్లేశ్వరీలు పాల్గొన్నారు చిన్న జీయర్ స్వామి వారు చిన్నారులకు మంగళ ఆశీర్వచనములు అందించారు బెల్పడ పెద్దలు చిన్న గురుస్వామి దంపతులకు చిన్నారులకు సత్కరించారు ఈ కార్యక్రమంలో భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈదుపురంలో జలయాత్ర



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 24(వార్త):**ఈదుపురం బజార్ వీధి లో నరసింహ స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా జలయాత్ర నిర్వహించారు. భక్తులు కలశలు తో బాహుదా నది కి వెళ్లి పవిత్ర జలాలు తీసుకుని ఊరేగింపు గా వచ్చారు.

## టి.బరంపురంలో ఉపాధి పనులు ప్రారంభం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 24(వార్త):** పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా టి బరంపురం లో ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. ఎం పి పి బోర పుష్ప పనులు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ త్రినాధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి బాధాకరం

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 24(వార్త):** శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జమ్మూ కాశ్మీర్ పేహల్ గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన పర్యాటకులకు స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి స్కూల్ ఉపాధ్యాయులు నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె. సి. పూరి ఉపాధ్యాయులు సురేఖ, పద్మజ, శంకర్, శ్రీధర్, రవి, రోజా, యశోద, శాంతి, స్నేహ, జయలక్ష్మి, మీనా, పార్వతి, ప్రమీల, సరోజ పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546